దేవీపురంలో శ్రీలలితాంబికా నవరాత్రులు ప్రారంభం

విశాలాంధ్ర - సబ్బవరం : జిల్లాలోని ప్రసిద్ధ గాంచిన దేవీ క్షేత్రమైన సబ్బవరం మండలం దేవీపురంలో శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరి దేవి పీఠంలో శ్రీలలితాంబికా నవరాత్రులు మార్చ్ 30 నుండి ఏప్రిల్ 6 వ తేదీ వరకు నిర్వహించినట్లు దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్, రమ తెలిపారు . ఇందులో భాగంగా శ్రీ లలితాంబికా నవరాత్రులు ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. ఉదయం గోపూజతో ప్రారంభ మైన ఈ నవరాత్రుల్లో భాగంగా శ్రీ మేరు మొదటి అంతస్థులో అంగ, ప్రత్యంగ, ఉపాంగ దేవతలను ఏర్పాటు చేసి వానిని వాగ్దేవతలను ఆసీనులను చేసారు. మొదటి రోజు మహాగణపతి, బాలా, త్రిశతి సహిత లలితా కోహెూమాలు నిర్వహించారు. రష్యా నుండి మార్టినెన్ కోవా తాతియానా, యుఎస్ఏ నుండి అజిత పరిచూరి, కెనడా నుండి కౌశిక్ కూడా పాల్గొని స్వయస్తాలతో ప్రత్యేక పూజలు చేశారు.

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - అనకాపల్లి : దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐవైఎఫ్ మాజీ నాయకులు బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు.సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభల లోగో ఆవిష్కరణ సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో చదువుకున్న చదువుకి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరుగుతుందని కానీ ఏమి పట్టనట్టు పాలకులు వ్యవహరిస్తున్నారని కేవలం దేశ సంపదను ఆదాని,అంబానీ కి కట్టపెట్టాలి అనే ఆలోచన తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దేశప్రజల సమస్యలు అవసరం లేదని మండి పడ్డారు.కులగణన పేరుతో మతాల మధ్య గొడవలు సృష్టించి నేటి పాలకులు పబ్బం గడుపుకుంటున్నారని వాపోయారు. స్వాతంత్ర ఉద్యమంలో ఏ పాత్ర లేనటువంటి ఆర్ఎస్ఎస్ వాదులు యువతకు ఆదర్శవంతులు అనే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చిత్ర పరిశ్రమనుకాషాయ ముకలు చేతుల్లో తీసుకొని చావా వంటి చిత్రాలతొ ఛత్రపతి శివాజీ, ఔరంగ జేబు వంటి చరిత్రలను తప్పుగా చిత్రీకరించి దేశ ప్రజల్లో ముస్లిములను శత్రువులుగా చూపించిన ప్రయత్నం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజల్లో నిత్యం విద్వేషాలను నింపుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించకుండా వారి దృష్టినీ మళ్లించి మరో వైపు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుపతిలో మే 15, 16, 17, 18 తేదీలలో జరగబోయే ఎ.ఐ.వై.ఎఫ్ జాతీయ మహాసభల్లో దేశంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కార్యచరణ రూపొందించడం అలాగే దేశంలో మతోన్మాద శక్తుల కుయుక్తులను ఎదుర్కొనేందుకు తిరుపతి వేదికగా కానుందని అన్నారు. జరగబోయే జాతీయ మహాసభలకు యువత అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకుడు రాజాన దొరబాబు, జిల్లా కార్యదర్శి వియ్యపురాజు, అధ్యక్షులు వేమల కన్నబాబు, జిల్లా ఉపాధ్యక్షులు డొక్కరి హరీష్, జిల్లా నాయకులు బొందు బాబ్జి, పెంటకోట, సంతోష్, విత్తనాల పోతురాజు, బి. సాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్చుతాపురం జంక్షన్ లో 243 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణానికి , అనకాపల్లి నుండి అచ్యుతాపురం వరకు రోడ్డు విస్తరణ పనులకు సోమవారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. అంతకుముందు మంత్రి నారా లోకేష్‌కు యలమంచిలి నియోజక వర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హెూం మంత్రి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎమ్మెల్యేలు, అధికారులు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర - నక్కపల్లి : ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామిని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు టిటిడి సిబ్బంది స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ఆలయ విశిష్టత గురించి ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఉపమాక వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడం ఎంతో భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం



విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలోని పలువురు ఉత్తమ రైతులకు సన్మానం చేశారు ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ కలిగట్ల రత్నం ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం ఆధ్వర్యంలో వ్యవసాయం పరంగా గుర్తింపు పొందిన రైతులను ఆహ్వానించి పెద్దల సమక్షంలో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వెదుర్ల బంగారి, సిపిఎం నాయకులు అప్పలరాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు, సుంకర శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, వైసిపి యువ నాయకుడు కర్రీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో చెల్లాపురం, సీతారామపురం, ఎస్.రాయవరం, కొరుప్రోలు, కర్రివారిపాలెం గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు .అనంతరము ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పేదలకు సహాయం చేశారు.

మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలంలో వైబి పట్నం గ్రామంలో సోమవారం నాడు మసీద్ ఏ ఆసియా ప్రాంగణంలో మోజాన్ దిల్ నవాజ్ ఆధ్వర్యంలో ముస్లింలు పవిత్ర రంజాన్ పండుగను నెలరోజులు ఉపవాస దీక్ష ఆచరించి, అనంతరం నూతన వస్త్రాలు ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు నాగూర్ మేరా, కార్యదర్శి జిలాని పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి చేస్తా : నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కే.కోటపాడు : జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కే కోటపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎంపికైన గోపి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహ మూర్తి కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తా నన్నారు. అంతకుముందు జనసేన మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపు రెడ్డి కృష్ణ ప్రకటించిన మేరకు అధ్యక్షుడిగా గోపి నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా సూరిశెట్టి ఉమా మహేశ్వరాలను కూటమి నాయకులు అభినందించారు. కార్యక్రమంలో రెడ్డి అప్పారావు, సహదేవుడు, రాజేష్, బాల గణేష్, రాకేష్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - గొలుగొండ : లింగంపేట నూకాలమ్మ అమ్మవారి మూడవ రోజు జాతరను పురస్కరించుకొని ఆలయం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం చేపట్టారు. అనంతరం అమ్మవారిని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు పూడి చక్రవర్తి, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్ నర్సీపట్నం నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ రాజానవీర సూర్యచంద్ర, ఆలయ కమిటీ చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి అనంతరం అమ్మవారి ఆలయంలో నూకాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, సీనియర్ నాయకులు రేగుబాల్ల శివ, డాక్టర్ కోన నారాయణరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మండల జనసేన నాయకులు కార్యకర్తలు పాతాళకుశరాజు బొడ్డు లోవ ప్రసాద్, మరిసా స్వామి నాయుడు ,మద్దపు కామనాయుడు మాడెం నాగేశ్వరరావు, పెద్దాడ ప్రసాద, విజయ్ కృష్ణ, మరిసా వినయ్ కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు నూతన వస్త్రాలు పంపిణీ

మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు అమరావతి దంపతులు

విశాలాంధ్ర - గొలుగొండ : జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన లింగంపేట నూకాలమ్మ జాతర మహెూత్సవం సందర్భంగా డప్పు కళాకారులకు గరగలను ఊరేగించిన భక్తులకు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరవాడ అప్పలనాయుడు అమరావతి దంపతులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అప్పలనాయుడు మాట్లాడుతూ నూకాలమ్మ తల్లి జాతర పరిష్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా పది మంది కళాకారులకు నూతన వస్త్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పండుగ



విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో సోమవారం రంజాన్ సందర్భంగా పెదదొడ్డిగల్లు పెదబోదిగల్లం అప్పల పాయకరావుపేట రామకృష్ణా పురం గ్రామాల్లో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి టిడిపి కార్యాలయం వద్ద కొంతమంది ముస్లిం సోదరులకు రంజాన్ తోపా పంపిణీ చేశారు. ముందుగా రంజాన్ శుభాకాంక్షల్ను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పగడాల ప్రవీణ్ మృతిపై పారదర్శక దర్యాప్తు జరగాలి

క్రైస్తవ సంఘాల జిల్లా నాయకులు

విశాలాంధ్ర - అనకాపల్లి : క్రైస్తవుల పై మతోన్మాద శక్తులు దాడులకు పాల్పడితే సహించేది లేదని క్రైస్తవ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల అనుమానస్పదంగా మృతి చెందిన ప్రవీణ్ పగడాల మృతికి సంబంధించిన దర్యాప్తును ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టాలని సోమవారం పట్టణంలోని క్రైస్తవ సంఘాలన్నీ కలిసి శాంతి ర్యాలీని నిర్వహించారు. నెహ్రూచౌక్ జంక్షన్లో మానవహారంగా ఏర్పడి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాల జిల్లా నాయకులు పంద్రాన తిమోతి మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాల మృతిచెంది వారం రోజులు గడుస్తున్నప్పటికీ మృతికి సంబంధించిన వివరాలను పోలీస్ శాఖ స్పష్టం చేయకపోవడం దారుణమన్నారు. కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. యావత్ క్రైస్తవ సమాజం ప్రవీణ్ పగడాల మృతిని హత్యగా భావిస్తున్నారని దీని పై ప్రభుత్వం, పోలీస్ శాఖ అధికారులు నిగ్గు తేల్చి స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శాంతి, సహనంతో ముందుకు వెళ్తున్న క్రైస్తవుల పై దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. అలాగే రెవరెండ్ వినోద్ అబ్రహం మాట్లాడుతూ...ప్రవీణ్ పగడాల మృతి పై విచారణను వేగవంతం చేయాలన్నారు. సీబీఐ, సీఐడీ లతో విచారణ చేపట్టి మృతికి గల కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో క్రైస్తవుల పై దాడులకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు తీసుకురావాలన్నారు. క్రైస్తవులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ముందుకు

సాగాలని ఆయన కోరారు. అలాగే ప్రవీణ్ పగడాల మృతి పై విచారణ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు బిషప్ క్రాంతిపాల్, రెవరెండ్ జాషువా, రెవరెండ్ కెపీడీఆర్ ప్రసాద్, రెవరెండ్ ఏసురత్నం, రెవరెండ్ సన్నీ జేమ్స్ రెవరెండ్ జయకుమార్, రెవరెండ్ సీహెచ్. ప్రకాష్, రెవరెండ్ జాన్సన్, జోసఫ్, సీపీఎం నాయకులు శంకరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, అమ్ఆద్మీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొణతాల హరినాథబాబు, బిఎస్పీనాయకులు సూదికొండ మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ వినోద్‌రాజును పరామర్శించిన విజయనగరం ఎంపీ

విశాలాంధ్ర - యస్.రాయవరం : మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు యేజర్ల వినోద్ రాజును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్నారు. దీంతో పెదగుమ్ములూరు గ్రామంలో ఆయన ఇంటికి ఎంపి వచ్చి పరామర్శించి ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర - మునగపాక : అనకాపల్లి-అచ్చుతాపురం రహదారి విస్తరణకు, ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మునగపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.

పాల్తేరులో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలకు పెళ్లిరాట వేసి ప్రారంభించారు. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఎదురుగా ఉన్న శ్రీ సీతారాముల ఆలయం వద్ద ఏప్రిల్ 6వ తేదీన సీతారాముల దివ్యకళ్యాణం నిర్వహించుటకు పురోహితులు నిశ్చయించారు. ఆలయ ధర్మకర్త, ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు, మాధవి దంపతుల సారధ్యంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతో ముత్తైదువలు పెళ్లిరాటను వేసి కళ్యాణ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. శ్రీరామనవమి పర్వదినాన సీతారాముల కళ్యాణ మహెూత్సవం, భారీ అన్న సమారాధన, సీతారాముల పల్లకి ఊరేగింపు, కేరళ బృందం వారిచే డ్రమ్స్, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని దివంగత దేవవరపు లోవరాజు కుమారుడు ఆలయ ధర్మకర్త హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు కుటుంబ సభ్యులు కోరారు.

ఘనంగా భావనారుషి భద్రావతి కల్యాణం

విశాలాంధ్ర - మునగపాక : మండలం లోని తోటాడ గ్రామంలో పురాతన శైవ క్షేత్రం శ్రీభావనారుషి,కాశీ విశ్వేశ్వర ఆలయంలో భద్రావతి సమేత భావనారుషి కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది.అర్చకులు రాంప్రసాద్ శర్మ పర్యవేక్షణలో కల్యాణ తంతు జరిపించారు.తొలుత ఉత్సవ మూర్తులను ఊరేగించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి కల్యాణం జరిపించారు. భక్తుల శివనామ స్మరణ, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణం కన్నుల పండుగగా జరిగింది తోటాడ, నారాయుడుపాలెం, గవర్ల అనకాపల్లి, సిరసపల్లి గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ధర్మకర్తలు దొడ్డి సూర్య నారాయణ, త్రినాద్, సన్యాసిరావు, సత్య నారాయణ, తాతబ్బాయి పూజలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ఎర్రి నూకాలతల్లి అమ్మవారి పండుగ మహోత్సవం

విశాలాంధ్ర - అనకాపల్లి : మండలంలోని రేబాక గ్రామంలో ఆదివారం. శ్రీశ్రీశ్రీ ఎర్రి నూకాలతల్లి యువజన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో అమ్మవారి పండుగ మహెూత్సవం అత్యంత వైభవంగా ప్రారంభ మైంది. అమ్మవారి ఆలయం పునః నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు అయిన సందర్భముగా ఆలయాన్ని విద్యుద్దీపలంకరణతో ముస్తాబు చేశారు. మహెూత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు రేబాక ప్రజలే కాకుండా సమీప గ్రామాలకు చెందిన భక్తులు హాజరై పూజలు చేసుకున్నారు. ఇదిలా ఉండగా కోదండ రామలయం నుండి అమ్మవారి గుడి వద్ద వరకు అతి భారీ ఎత్తున మందుగుండు, తీన్మార్, కోలాటం, డి.జె.సౌండ్తో అమ్మవారి సారి ఊరేంగిపు నిర్వహించారు.అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి గొంతిని శివ శంకర్ ఆధ్వర్యంలో మెగా డ్రూప్స్ వారిచే డాన్స్ బేబి డాన్స్, కోదండ రామాలయం దగ్గర రాత్రి 7 గంటల నుండి వెంకటరమణమూర్తి పాట ఏర్పాటు చేశారు. ఉత్సవాన్ని ఘనంగా ఘనంగా నిర్వహించడానికి ఆర్థిక సహాయం చేసిన ధనలక్ష్మి ఏజెన్సీ (పవన్ కళ్యాణ్ వీరాభిమాని) యజమాని గొంతులు శివశంకర్, సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషి,మాజీ సర్పంచ్మామిడి చిన్నారావు ,జనసేన నాయకులు కరణం నాయుడులకు శ్రీ ఎర్రి నూకాలతల్లి అమ్మవారి ఉత్సవ కమిటీ, రేబాక గ్రామ పెద్దలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - పరవాడ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గొల్లగుంట,చిన్నపాలెం, ఇస్లాంపేట, పెద పాలెం, దేవాడ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధిలో గొల్లగుంట గ్రామ ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ చేయుటకు చిన్నపాలెం ఈద్గాలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపాలెం మత గురువులు సబ్బీర్ హమ్మద్, మత పెద్దలు నసిరుల్లా ఖాన్(నన్న), సుభాని, అన్సర్ ఆలీ, అబ్దుల్ రజాక్, ఫాజిలే హుస్సేన్, అబ్దుల్ జలీల్,యాసిన్, ఖలీల్, అక్బర్ బాషా, మిస్కిన్ ఆలీ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన రాజకీయం కామ్రేడ్ గోవిందరావు సొంతం

విశాలాంధ్ర - అనకాపల్లి : నీతి నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం స్వర్గీయ కోడుగంటి గోవిందరావు సొంతమని సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్. భద్రం కొనియాడారు. గోవిందరావు 102వ జయంతి సందర్భంగా నెహ్రూ చౌక్ వద్దఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర సమరయోధులుగా, కమ్యూనిస్టు పార్టీ పోరాటయోధునిగా,రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, నిరంతరం పోరు సాగించారన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధన కోసం చివరివరకు పోరాదారన్నారు. విశాఖఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తృణప్రాయంగా విడిచి పెట్టారన్నారు. ఆయన ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం పోరాడినందునే ఈ ప్రాంత ప్రజలు నాలుగు సార్లు సిపిఐ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. తన రాజకీయ జీవితం నిస్వార్ధంగా, నిరాడంబరంగా, నీతి నిజాయితీలతో విలువలతో కడవరకు పోరాడిన ఆయన జీవితం చిరస్మరణీయమని, నేటి యువత ఆయన బాటలో నడవడమే ఆయన కు అర్పించే నిజమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, నాయుడు మల్లికార్జున్ రావు, కె.వి రమణ, షణ్ముఖ సాయి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట ఈద్గా మైదానంలో రంజాన్ ఈద్... ఉల్.. ఫితర్ నమాజ్

విశాలాంధ్ర - కశింకోట : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష అనంతరం భారత్ లో 31 సోమవారం ఈద్.. ఉల్.. ఫితర్, ప్రార్ధనలు జరుపుకున్నారు. సౌదీ అరేబిలో చంద్రుడు కనబడడంతో 30 ఆదివారం అక్కడ రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. పవిత్రమైన ఈ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కే బాబర్ అన్నారు. కశింకోట నూరి మసీద్ ఈద్గా మైదానంలో సోమవారం ఉదయం ప్రార్ధనలు చేశారు. బాబర్ మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే మనదేశంలో కులమతాలకు అతీతంగా ముస్లింలు ఈ రంజాన్ పండుగ జరుపుకుంటామన్నారు. బాపూజీ హిందూ ముస్లిం భాయి భాయి అనడానికి ఇదే నిదర్శనమన్నారు. నమాజ్ అనంతరం ముస్లింలంతా ఆనందోత్సహాల మధ్య రంజాన్ పండు గను జరుపుకొని ఆలింగనాలు తో ఈద్ ముబా రక్ చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో నూరి మసీద్ కమిటీ సభ్యులు కమిటీ కార్యదర్శి ఎంఎం ఆలీ, జాయింట్ సెక్రెటరీ రబ్బాని, కోశాధికారి ఎండి రజాక్, సహిద్ రహమతుల్లా , ఎంఏ రబ్బాని, ఐ ఎం షరీఫ్, ముస్తఫా, హాజీ హాసన్, మాస్టర్ సాబ్ అబ్దుల్ రషీద్ ఖాన్, ఇంతియాజ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రేబాకలో నిత్యన్నదానం ప్రారంభం

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలోని రేబాక గ్రామం గూడుపమ్మ వారి శక్తి క్షేత్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో నిత్యన్నదానం ప్రారంభమైంది. దూర ప్రాంతాల నుంచి ఆలయంలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ నిత్యాన్నదానాన్ని ప్రారంభించినట్టు శ్రీహరి రాజు చెప్పారు. ఎవరైనా దూర ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా తెలియజేసినా, వారి కోసం అన్న ప్రసాదాలు సిద్ధం చేస్తామని, 96033 53334 నెంబరుకు కాల్ చేసి . చెప్పవచ్చన్నారు. తెలుగు సంవత్సరాది 'సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ రేబాక గూడుపమ్మతల్లి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేశారు. అమ్మవారి నామంతో ఆలయం మార్మోగిపోయింది. అంతకుముందు ఆలయంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఉపమాకకు చెందిన సిద్ధాంతి గోర్స అప్పలాచారి పంచాంగ శ్రవణం చేశారు.

మిడతాడ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు సోదరులు మిడతాడ అప్పల నాయుడు (బుర్రకథ అప్పలనాయుడు) ఈనెల 30న హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆ విషయం తెలుసుకొని పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు ఆయన స్వగ్రామానికి సోమవారం వెళ్లి మిడతాడ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శించిన వారిలో కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రీ కనకరాజు, మామిడి శంకర్రావు, బంతికోళ్ల పద్మ , కంచిపాటి రాంబాబు, టీ.శేఖర్, జెట్టి ప్రసాద్, అంతకపల్లి కూటమి నాయకులు రొంగలి దేముడు బాబు, జక్కాన సూర్యనారాయణ, పల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహమూర్తి, కిల్లి సత్యనారాయణ, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఈదటం రామాలయంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని ఈదటం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ స్వామి ఆలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు చిక్కాల రామరావు, ఎంపీటీసీ కొంతం నరేష్, సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, గెడ్డమూరి శ్రీనివాసరావు, గోవింద్ తో పాటు పలువురు నాయకులు సీతారామస్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.